ఎవరెంత చెప్పినా ఇది మాయ కాలమనే అంటుంది వసుంధరమ్మ. లేకుంటే ఈ ఆడవాళ్లు మొలకంత చాలీ చాలని గుడ్డకట్టుకుని ఎగరడమా? మొగుళ్లో ఎదిరించి పదిమందిలో నంగనాచిలా చూపనా; సాలివ్వడమా? ప్రేమలట పెళ్ళిళ్ళట. విడాకులట! ఛ్ఫ! పెళ్లి చూపుల కొచ్చి అరగంట తక్కువ కాకుండా మాటలా? అరగంటలో పెళ్ళిల్లా? ఇవన్నీ వసుంధరమ్మకు గిట్టవు.

తలిదండ్రులు తెచ్చిన సంబంధం చేసుకుని తాను ఎంత సుఖపడలేదు. పెళ్ళి చూపుల నాడు తలెత్తిందా తాను. అసలు నోరు మెదప గలిగిందా? ఐతే తనకేం తక్కువైందని బంగారం లాంటి భర్త దొరకలేదా? అన్యోన్యంగా దాంపత్య జీవితం సాగిపోలేదా?

మొన్న పక్కింటి పద్మ కోసం పెళ్ళి చూపుల కొచ్చారని పిలిస్తే తను వెళ్ళింది. 'ఛ! ఎందుకు పోయానా భగవంతుడా' అనుకుంది. పిల్లవాడు పది మందిలో పట్టుకుని పది అడ్డదిడ్డమైన ప్రశ్న లేశాడు. వాడు సరే అడిగాడు. ఆ పద్మ మరో ఇరవై ప్రశ్న లెదురేసి జవాబు చెప్పాలా?

పేరేమిటి? ఏం చదువు కున్నారు? తల్లిదండ్రులు చెబితే అబద్ధ మనుకొన్నాడు కాబోలు. ఉద్యోగం చేయాలనుందా? ఏమో తాను మానుకుంటాడో లేక పీకేస్తున్నారో. వంట వచ్చా అని అడగలేదు. ఎలాగూ తానే చేసుకుంటానని నమ్మకం. ఛ! మరోసారి తిట్టుకుంది మనసులో.

పద్మ పెళ్ళి చూపులు తన కూతురు లీల చూడనందుకు సంతోషించింది తన కూతురి పెళ్ళి చూపులు, పెళ్ళి తన ఇష్ట ప్రకారం చేయించాలనుకుంది.

లీల కాలేజీనుండి ఈవేళ ఇంకా రాలేదు, కాస్త పెందరాళే రమ్మంది. లీలను పెళ్ళి చూపులకు తయారు చేయాలి. ప్రొద్దుటే కాస్త తీపి, ఖారం చేసి పెట్టింది. పెళ్ళి కుమారుడు ఇంజనియర్‌గా ఈ వూళ్లోనే పనిచేస్తున్నాడు. మర్యాదస్తుల కుటుంబం. కానీ తల్లి తండ్రులే లేరు. అయినా ఫరవా లేదు. అతని పెద్దన్నయ్య బాధ్యత తీసుకున్నాడు.

ఇది వరకే రెండు సంబంధాల్ని లీల మొండిగా నిరాకరిస్తే వసుంధరమ్మ బాధపడినా ఏంచేయలేక పోయింది. లీల పెళ్ళిచేస్తే తన బాధ్యత తీరిపోతుంది. మొగదిక్కులేని తాను, ఎదిగిన ఆడపిల్లకు ఎంత త్వరగా పెళ్ళిచేస్తే అంత మంచిది. అందులో కాలం కూడా సరిగా లేదు. లీల యం. ఏ. పూరయిం తర్వాత చేసుకుంటానని మొత్తుకున్నా ఈ సంబంధం మంచిదని ఒప్పించింది. తన కోసం తల్లి పడుతున్న బాధను గ్రహించి అడ్డుచెప్ప లేకపోయింది.

తండ్రి గతించిన తరువాత పల్లెలో ఉన్న భూమిని అమ్మి తన పెళ్ళికిగాను కొంతడబ్బు బేంకిలో వేసింది. ఇప్పుడున్న చిన్నపాటి ఇల్లు, కొంతడబ్బుతో కాలం గడపాలని వసుంధరమ్మ నిశ్చయించుకుంది.



అనామిక
తెలుగు మాస పత్రిక
సీతారాంపురం :: విజయవాడ-4


మాదిరెడ్డి సులోచన, యజ్ఞంశెట్టి శాయి, శ్రీ రాణీగార్ల ముచ్చటైన మూడు సీరియల్స్, ప్రతినెలా ఒక పూర్తి వెండితెర నవల వ్యాసాలు, కథలు, కార్టూన్లు మరెంకెన్నో ఆకర్షణలు.

విడి ప్రతి : రు. 2-50 పైలు

చందాదారులకు ప్రత్యేక సంచిక ఉచితముగా పంపబడును.

నడుము నొప్పా?





బాధ నివారణ కోసం
అయొడెక్స్
రుద్దటం అవసరం
ఇతర ఆయింట్ మెంట్స్ మీకు పైనుంచి ఉపశాంతిని ఇయ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని ఇస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.
కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్ మెంట్-అయొడెక్స్.




అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.
లింటాస్-IODEX.1-75 TL

## పెళ్ళి చూపులు

తన పెళ్ళికై తల్లి అంతగా కలవరపడటం లీలకి సుతారం ఇష్టం లేదు. తన పెళ్ళిని ఒక సమస్యగా సృష్టించడం ఇంకా బాధ కలిగించింది. ఐనా తల్లి సహేతుకంగా చెప్పే కారణాల్లో కొంత నిజం లేకపోలేదనుకుంది. తాను మగవాడై పుట్టనందుకు చింతించింది. తనకో అన్నో, తమ్ముడో ఉన్నా తల్లిని ఒంటరిగా విడిచి పోకపోదును గదా అని అనుకుంది. స్త్రీ, పురుషులకు హక్కు లొకటే ఐనా కొన్ని ఆచారాలకు తల ఒంచాల్సి ఉంటుందని నవ్వుకుంది బలహీనంగా.

సాయంత్రమైంది.

పెళ్ళివాళ్ళొచ్చారు. మాటాడుతూనే ఫలహారాలు ముగించారు వాళ్ళు. కాఫీలు అందించింది లీల. కట్నం లేకున్నా పెళ్ళికాస్త ఘనంగా జరిపిస్తే చాలన్నారు.

వసుంధరమ్మకు వరసకు అన్న అయిన నారాయణగారు అన్ని విషయాలు మాట్లాడాడు. పెళ్ళికుమారుడు కుమార్ కి లీల చాల నచ్చింది. అందుకే ఆమెతో మాట్లాడాలని తన వదినతో చెప్పాడు. అందుకు ఆమె ఏర్పాటు చేసింది. సుందరమ్మకు సుతారం అది నచ్చలేదు వద్దని అనలేక అయిష్టంగానే ఒప్పుకుంది.

"నేను కూడ కొన్ని విషయాలు మాట్లాడాలి ఆగదిలో మాటాడుకుందాం" అంటూ ప్రక్కనున్న గదిలోకి దారితీసింది లీల.

సుందరమ్మ చకితురాలైంది. కోపంతో ఉడికిపోయింది. తన బిడ్డ ఇలా చేస్తుందని ఆమె కలలో కూడ ఊహించలేదు. నారాయణగారు కుమార్ అన్నయ్యతో మాట్లాడుతున్నాడు. పని ఉన్నట్లుగా గబగబా పెరట్లోకి నడిచింది సుందరమ్మ ఎఱ్ఱబారిన ముఖంతో.

"మీకు యం.ఏ పూర్తి చేయాలనుందా?"

"అవును."

"ప్రమోషన్ వస్తూంది. ఈవూరు మారాలి. చదువు..."

లీల బిత్తరపోయింది.

మళ్ళీ అతనే అన్నాడు. "అప్పే తప్పనిసరి కాదులెండి. ఇవ్వాళ కాకున్నా రేపయినా దొరుకుతుంది ప్రమోషన్. మీరిక్కడే చదువొచ్చు. ఐనా ముందు అడిగి తెలుసుకోవడం బాగుంటుంది కదా!" ఒక్క క్షణం ఆగి "ఇంతకు మీకు నచ్చానంటారా?" అడగ చూస్తూ అన్నాడు.

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టు ద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్
టి. వి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
చికిత్సను పొందండి

మీకు సంతానం లేదా ?



ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష పంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, దేవాలయ వీధి,
తెనాలి — 2.

ఇంటివద్దనే నేర్చుకొని సంపాదించవచ్చును

ఫొటోగ్రఫీ (ఫిలిమ్ డెవలపింగ్, ప్రింటింగు, ఎన్‌లార్జ్‌మెంటు, స్టుడియో పనులు) స్క్రీన్ ప్రింటింగు (ఇంటివద్దనే లభించు పరికరాలు సాంకేతిక విజ్ఞానముతో చేతితో ముద్రించగలిగిన) పోస్టల్ ట్యూషన్ ఇంగ్లీషు లేక తమిళము ప్రాస్పెక్టస్ కొరకు 40 పైసలు స్టాంపులు పంపవలెను. స్క్రీన్ ప్రింటింగ్ పాఠములు రు. 3–50 (వి.పి.పి. లేదు.)

**KALAIMATHI NILAYAM (A.S.)**
**Nanjai Thalaiyur S.O.**
**639204-TAMILNADU**

రాలిఫాస్టు
కొద్ది స్టాకు —
*ఆఫ్‌సీజను రేట్లపై గలదు.*
*త్వరపడండి !*
మెయిన్ డీలర్లు
సోనోవిజన్
ఏలూరురోడ్డు, విజయవాడ-2.

Suvarna

**WHEN NATURE FAILS**

H New Super eight మరింతఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ) మీరుపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** I Phail (20 T. A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance.

**SCIENCE HAS SOLVED THE PROBLEMS**

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైనట్లే మీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్లనుండి నల్లబడేట్లు చేస్తుంది. వెల బుడ్డి 1కి 8/- only. by M.O. 3 బుడ్లు Rs. 12/-. పోస్టేజి ఉచితం. తల తెల్లనాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

**M/S. VICTORIA COMMERCIAL COY,**
**A.M.W. (2-77) Flat Door No. 3883X,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**

# పెళ్ళి చూపులు

లీల కాసేపు ఆగి 'ముందుఒకటడుగుతాను'

"అడగండి-తదుపరి భేదాభిప్రాయాలకన్న ముందే తెలుసుకోవడం ఇరువురికి శ్రేయస్కరం !"

"నా పెళ్ళి జరిగిన తదుపరి అమ్మ ఒంటరిగా ఈ ఇంట్లో ఉంటుంది. చిన్నతనం నుండి పెంచి పెద్దచేస్తే, ఆమెకు వయసు మీద పడేసరికి నేను విడిచిరావడం భావ్యమా? ఆడదై పుట్టడం వల్ల మనుతల్ని కూడా త్రెంచుకోవాలా ? న్యాయంగా నేను మీ ఇంటికే రావాలి, నిజమే. కాని పరిస్థితి అర్థం చేసుకోండి. మీరే మా ఇంటికి వచ్చి దూరమైన మాతృప్రేమను ఎందుకు పొందకూడదు ? ఇది ఇల్లరికం అనుకోకండి. పెళ్ళయింతరువాత ఎలాగూ మీ అన్నయ్య ఇంట్లో కాకుండా వేరే కాపురం పెట్టాల్సిందే వేరే కిరాయి ఇంట్లో ఉండటమెందుకు? అమ్మ నన్ను మీచేతుల్లో పెట్టి బతుకగలదు — కాని అమ్మను ఒంటరిగా చేసి ఎలా ఆనందంగా ఉండగలను. మానవత్వంతో యోచించండి. ఈ త్యాగాన్ని చేయగలరా మీరు?"

అతను తీవ్రంగా ఆలోచించసాగాడు.

"మరే... మీ తల్లి ఇలాంటి పరిస్థితిలో ఉంటే.....ఆమె మాటలు పూర్తికాలేదు."

'నిజమే. ఒప్పుకుంటున్నాను. కానిలోకం..' నీళ్ళు నమిలాడు.

"లోకం ఒప్పుకోమంటే ఒప్పుకుంటారా?" వెంటనే ప్రశ్నించింది లీల.

కుమార్ తృళ్ళిపడ్డాడు. "నేను మన స్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను. ఇంతకూ. మీకు నేను నచ్చినట్లేనా ?" కొంటెగా చూసాడు కుమార్.

లీల తలను పైకెత్తి కళ్ళల్లోకి చూసాడు. ఆకళ్ళు సిగ్గుతో వాలిపోయాయి.

పెరట్లో గది ప్రక్కన నిలబడి సంభాషణంతా విన్న సుంధరమ్మ కళ్ళలో ఆనంద భాష్పాలు రాలాయి. తన పెళ్ళయిన తరువాత తన ఒంటితల్లిని పక్కింటివాళ్ళకు, బంధువులకు అప్పగించి అబలగా ఏడుస్తూ వచ్చింది. తన ఏడుపు చూసి తల్లి అంటె ఎంతప్రేమ ! అనుకున్నారు. తన ప్రేమకన్న తనబిడ్డప్రేమే గొప్పది. ఎంత ముందుచూపు! ఎంత సాహసం ! ఈనాటి పెళ్ళిచూపులు మంచివే, ఈ కాలం కూడ మంచిదే సంతోషంతో అనుకుంది వసుంధరమ్మ.